ChimataMusic.com

# జిగిజిగిజిగిజ జాగేల వనజ రావేల నా రోజా??

**చిత్రం: చెట్టు కింద ప్లీడర్ (1989)**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

జిగిజిగిజిగిజ జాగేల వనజ రావేల నా రోజా??

జిగిజిగిజిగిజ ఓ బాలరాజా నీదేర ఈ రోజా!!

నీదేలే వలపుల వైభోగం..

నాదేలే మమతల మణిహారం!!

ఒయ్.. జిగిజిగిజిగిజ జాగేల వనజ రావేల నా రోజా??

జిగిజిగిజిగిజ ఓ బాలరాజా నీదేర ఈ రోజా!!

**చరణం 1:**

లాలి లాలి ప్రేమరాణి, అనురాగంలోనే సాగిపోనీ

మేనలోన చేరుకోని, సురభోగాలన్నీ అందుకోని!!

పెదవి పెదవి కలవాలి, ఎదలో మధువే కొసరాలి..

బ్రతుకే మమతై నిలవాలి, మురళి స్వరమై పలకాలి

ప్రేయసి పలుకే మాణిక్య వీణ, ప్రేమావేశం లోన..

కౌగిలి విలువే వజ్రాలహారం, మోహావేశం లోన..

రావే రావే రసమందారమా!!

జిగిజిగిజిగిజ..

జిగిజిగిజిగిజ ఓ బాలరాజా నీదేర ఈ రోజా

జిగిజిగిజిగిజ జాగేల వనజ రావేల నా రోజా??

నాదేలే మమతల మణిహారం..

నీదేలే వలపుల వైభోగం!!

## చరణం 2:

స్నానాలాడే మోహనాంగి, ఇక సొంతం కావే శోభనాంగి..

దూరాలన్నీ తీరిపోనీ, రస తీరాలేవో చేరుకోని..

తనువు తనువు కలిసాక, వగలే ఒలికే శశిరేఖ..

ఎగసే కెరటం ఎదలోన, సరసం విరిసే సమయాన..

ముందే నిలిచే ముత్యాల చాన పువ్వై నవ్వే వేళ..

రమ్మని పిలిచే రత్నాల మేడ సంధ్యా రాగం లోన..

వలపే పలికే ఒక ఆలాపన!!

జిగిజిగిజిగిజ..

జిగిజిగిజిగిజ జాగేల వనజ రావేల నా రోజా??

జిగిజిగిజిగిజ ఓ బాలరాజా నీదేర ఈ రోజా!!

నీదేలే వలపుల వైభోగం..

నాదేలే మమతల మణిహారం!!

**ఒయ్.. జిగిజిగిజిగిజ జాగేల వనజ రావేల నా రోజా??**

**హెయ్.. జిగిజిగిజిగిజ ఓ బాలరాజా నీదేర ఈ రోజా!!**